

**నాన్న రైల్వే కూలీ, అమ్మ రోజుకు** రూ.20ల దినసరి కూలీ..అన్నయ్య, ఇద్దరు అక్కయ్యలుకూడా వ్యవసాయ కూలీలే.. పొద్దంతా రెక్కలు ముక్కలు చేసుకుని బండెడు చాకిరీ చేస్తేనే ఆ కుటుంబంలో పూటగడిచేది...పండగొచ్చినా, పబ్బమొచ్చినా ఇక ఆ కుటుంబం పడే కష్టాలు వేరే చెప్పక్కరలేదు.. ఇలాంటి కుటుంబంలో చివరి సంతానంగా పుట్టి తన కుటుంబం పడుతున్న కష్టాలను కండ్లారా చూసిన ఆ బాలుని మనసులో తీరని వేదన..ఎందుకు మాకిన్ని కష్టాలు, ఇంకా ఎంతకాలం ఈ కడగండ్లు..అంటూ ఆవేదనకు గురయ్యేవాడు.. కుటుంబ పోషణకు గాను నా వాళ్లు పడుతున్న అంతులేని శ్రమకు పుల్‌స్టాప్ పెట్టాలన్న కసితో ఊహ తెలిసిన నాడే రగిలిపోయే వాడు...కానీ తన వయసు మాత్రం అప్పటికి పట్టుమని పదేండ్లుకూడా లేదు...కానీ తన కుటుంబాన్ని కష్టాలనుండి గట్టెక్కించాలన్న తపన ప్రతీక్షణం తనను వెంటాడుతుండేది.. 'కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి..అని చాటిచెప్పిన ఓ మహానుభావుని సూచనను మనసులో దృడంగా పదిలపరుచుకున్నాడు...ఇక తనకుటుంబాన్ని ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడేయాలంటే తన ముందున్న ఏకైక వజ్రాయుధం చదువేనని దృఢంగా నిశ్చయించుకున్నాడు...అయిన వారి కష్టాలను చూసి, కన్నీళ్లను దిగమింగుతూ పుస్తకాల సంచి చేతబట్టి కోటి ఆశలతో సర్కారు పాఠశాలలో అడుగుపెట్టాడు... నిలబడినా, కూర్చునా తన ఆశయం, లక్ష్యం మాత్రం ప్రతీ క్షణం మదిలో మెదులుతూనే ఉండేది...అంతే రోజులు గడిచాయి..కాల చక్రం కండ్ల ముందే గిర్రున తిరిగింది..సీన్ కట్ చేస్తే ఇప్పుడా బాలుడు యావత్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే ప్రఖ్యాతిగాంచిన న్యూరో సర్జన్‌గా ఖ్యాతి గడించాడు.. మానవుని శరీరంలో అత్యంత కీలకమైన భాగంగా చెప్పుకునే బ్రెయిన్ సర్జరీలో అరుదైన ఆపరేషన్లు చేసి రికార్డులు నెలకొల్పుతున్నారు...కష్టాల కొలిమిలో మెరిసిన ముత్యంలా, అమ్మా నాన్న చెమట చుక్కలతో చెక్కిన శిల్పంలా వైద్య రంగంలో ఓ ప్రభంజనంలా, భావి వైద్యులకు దిక్సూచీగా విరాజిల్లుతున్నారు...ఇంతకూ ఆయనెవరనేగా మీ సందేహం..ఖమ్మం మమత మెడికల్ కాలేజీ సూపర్ స్పెషాలిటీ న్యూరో విభాగంలో హెచ్‌ఓడీ, ప్రముఖ న్యూరో సర్జన్, డా.కే. జగదీష్ బాబు. దినసరి కూలీలుగా బతికిన కుటుంబం నుండి రెండు తెలుగు రాష్ట్రాల వైద్య రంగం చరిత్రలో తన కంటూ ఒక ప్రత్యేక పేజీని లిఖించుకున్న డా.కే. జగదీష్ బాబుకు సంబంధించి 'కెరటం న్యూస్' అందిస్తోన్న స్పెషల్ ఫోకస్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

# అమ్మా, నాన్న చెక్కిన శిల్పం..

## ప్రఖ్యాత న్యూరో సర్జన్ డా.కే.జగదీష్ బాబు



### కష్టాల కొలిమిలో మెరిసిన ముత్యం
### అన్నయ్య రమేష్ స్ఫూర్తితో చదువులో ముందడుగు
### కుటుంబ సభ్యుల ఆశయాల ప్రతిరూపం
### వైద్య రంగంలో ఆయన ఒక ప్రభంజనం
### ఖమ్మం మమత హాస్పిటల్ న్యూరో విభాగం
### హెచ్‌ఓడీగా అందరి మన్ననలు

**అమ్మానాన్న, అన్నయ్య కలల పంట డా.జగదీష్ బాబు..**

ప్రకాశం జిల్లా కొత్తపట్నం అనే గ్రామ పంచాయతీ పరిధిలోని సంకువారి గుంట అనే కుగ్రామంలో మన డా.జగదీష్ జన్మించాడు. కుసుకుర్తి బాలాజీ సరోజిని దంపతుల నలుగురు సంతానంలో పెద్దన్నయ్య రమేష్, తర్వాత ఇద్దరు అక్కయ్యలు సుధారాణి, ఉషారాణి, చివరి సంతానంగా జగదీష్. కుటుంబలో చిన్నవాడైనా ఆశయంలో మాత్రం పెద్దవాడు.. అమ్మానాన్నలతో పాటు అన్నయ్య, అక్కయ్య కూడా కుటుంబం గడవడానికి నిత్యం ఓదో ఒక కూలి పని చేస్తూనే ఉండేవారు. ఆ సమయంలో కుటుంబం పడుతున్న కష్టాలను దగ్గరనుండి చూసిన జగదీష్ ఇంకెన్ని ఇబ్బందులెదురైనా తాను ఉన్నత చదువు చదివి ఏదో ఒక ఉద్యోగం చేసి తన వారికి అండగా ఉండాలన్న ఆశయాన్ని తనువంతా నింపుకున్నాడు. కనీసం బస్ సౌకర్యం లేని కుగ్రామంలో పుట్టినా, కరెంట్ సౌకర్యం లేకపోయినా, రవాణా, రోడ్డు సౌకర్యం కూడా లేని



## మమత హాస్పిటల్ అతిపెద్ద న్యూరో సైన్స్ సెంటర్‌గా ఎదగాలి : డా.కే. జగదీష్ బాబు (ప్రఖ్యాత న్యూరో సర్జన్, మమత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్)



**ఆధునిక దేవాలయంలా ఖమ్మంలోని మమత హాస్పిటల్ పేదలకు ఆధునిక వైద్యం అందిస్తోంది. వేలాది మంది నిరుపేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తోంది. చేతిలో చిల్లి గవ్వలేని వారికి వైద్యం అందించి ఆరోగ్యం పంచుతోంది. ఇంతటి ఉన్నత మైన ఆశయం కలిగిన మమత ఆస్పత్రిలో తాను సేవలు అందించడం నిజంగా తన అదృష్టమని డా. జగదీష్ బాబు అభిప్రాయపడ్డారు. తనకు బాధ్యతలు అప్పగించి నిత్యం తనను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గారికి, తండ్రి సమానులు పువ్వాడ నాగేశ్వరరావుగారికి, పువ్వాడ జయశ్రీ గారికి, ఆస్పత్రి పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తున్న, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డా.బాగం కిషన్‌రావు గారికి అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. పేదలకు ఆరోగ్యం పంచుతున్న మమత ఆస్పత్రి రానున్న రోజుల్లో అతిపెద్ద న్యూరో సైన్స్ సెంటర్‌లా ఎదగాలనీ, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మమత హాస్పిటల్ సేవలు మరింతగా పరిఢవిల్లాలని డా. జగదీష్ ఆశాభావం వ్యక్తం చేశారు. మమత ఆస్పత్రి నేడు సేవల్లో రాష్ట్రంలోనే ప్రత్యేకత సాధించి అగ్రగామిగా దూసుకుపోతోందన్నారు.**



మారుమూల పల్లె నుండి తను చదివే పాఠశాలకు కాలి నడకన వెళ్లే వాడు. తను సాధిం చాలన్న లక్ష్యం కోసం తాను చేరుకోవా ల్సిన గమ్యాన్ని ముద్దాడేందుకు పరిత పించేవాడు. ఈ క్రమంలోనే 1నుండి 5వ తరగతి వరకూ స్వగ్రామం లోనే ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాడు. 5నుండి 8వరకూ కందుకూరు ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుకుని, 9, 10తరగతులు మాత్రం పెద్ద పావనిలో పూర్తిచేశాడు. పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఉన్నతమైన ఆశయంతో ఉన్నత విద్యవైపు అడుగులేశారు. ఇంటర్‌ను కావలిలోని జేబీ కాలేజీలో చదివి అత్యుత్తమ మార్కు లు సాధించి అందరి దృష్టిని ఆకర్షించా డు. అనంతరం ఎంబీబీఎస్ ఎంట్రన్స్‌లో అందరి కన్నా ఎక్కువ మెరిట్ సాధించి గుంటూరు మెడికల్ కాలేజీలో ఫ్రీ సాటు సాధించాడు. ఎంబీబీఎస్‌లోనూ తన సత్తా చాటి ఉత్తమ ప్రతిభ కనబర్చాడు.. అనం తరం ఎంఎస్ జనరల్ సర్జరీని కూడా అదే గుంటూరు మెడికల్ కాలేజీలో పూర్తి చేసి తన గమ్యానికి మరింత దగ్గరయ్యా డు. అంతటితో ఆగకుండా ఎంసీహెచ్ సూపర్‌స్పెషాలిటీ వైద్య విద్యను వైజాగ్ లోని ప్రఖ్యాతిగాంచిన ఆంధ్రా మెడికల్ కాలేజీ కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో దిగ్విజ యంగా పూర్తిచేశాడు. నిత్య చైతన్య శీలి గా, క్రమశిక్షణతో, నిబద్ధతతో తాను సాధించాలనుకున్న ఉన్నతమైన ఆశయా న్ని సాధించి చిరుప్రాయంలోనే తన మన సులో నాటుకున్న ఒక మహా సంకల్పాన్ని, లక్ష్యాన్ని ఛేదించి విజేతగా నిలిచాడు. అమ్మానాన్న ఆశయాలను, అన్నయ్య రమేష్ స్ఫూర్తిని బతికించి వారిపేరు సార్ధకం చేసుకున్నాడు.

### 'మమత'ల కోవెలలో కొలువుదీరిన 'జగదీశ్వ'రుడు...

వైజాగ్ కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో ఎంసీహెచ్ వైద్య విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన డా. జగదీష్ ఇక సరికొత్త ప్రపంచాన్ని నిర్మించుకునేందకు కోటి ఆశలతో ముందడుగు వేశాడు. అప్పటికే వైద్య శాస్త్రంలో తన ప్రతిభ చూపడంతో తమ హాస్పిటల్‌లో సేవలు అందించాలని చాలా ఆఫర్లు వచ్చాయి. కానీ డా. జగదీష్ మాత్రం ఖమ్మంలోని మమత సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో న్యూరో సర్జన్‌గా విధులు నిర్వహించాలని నిర్ణయించుకున్నాడు. 2010లో మమత మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా బాధ్యతలు చేపట్టారు. తొలుత అసిస్టెంట్ ప్రొఫెసర్‌గానూ, తర్వాత అసోసియేట్ ప్రొఫెసర్‌గా, ప్రస్తుతం ప్రొఫెసర్‌గానూ, న్యూరో వైద్య విభాగానికి హెచ్ఓడీ(హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్)గా కీర్తి గడించారు. ఇప్పటికే సుమారు 7500 బ్రెయిన్ ఆపరేషన్లు విజయవంతంగా పూర్తిచేసి సరికొత్త రికార్డును నెలకొల్పాడు. అచంచల విశ్వా సంతో అంచలంచెలుగా ఎదిగి తన తోటి వైద్యులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఒక పక్క తిరుగులేని వైద్య సేవలు అందిస్తూ మరో పక్క తన యాజమాన్యం ఆశయ సాధనకు మమత ఆస్పత్రి ప్రస్థానాన్ని, సేవలను మరింత పరిఢవిల్లేలా పవిత్ర మైన ఆశయంతో ముందుకు సాగుతున్నా రు. పుష్కరకాలం నుండి మమత జనరల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లోతన సేవలందిస్తూ యాజమాన్యానికి తలలో నాలుకలా, వారికుటుంబ సభ్యునిలా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు.

### వైద్య రంగంలో డా.జగదీష్ ప్రభంజనం..

ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు యావత్ తెలంగాణలో న్యూరో సర్జన్ డా.కే.జగదీష్ అంటే అంతగా పరిచ యం అక్కరలేని వైద్యునిగా డా.జగదీష్ పేరు సంపాదించుకున్నారు. ఎంతటి క్లిష్టమైన బ్రెయిన్ ఆపరేషన్ అయినా సునాయాసం గా, ఎలాంటి రిస్క్ లేకుండా సర్జరీ చేయ గల నేర్పరిగా డా. జగదీష్‌కు మంచి పేరుంది. అయితే తను వైద్యరంగంలో అడుగుపెట్టిన నాటినుండి తనకు అన్ని విధాలుగా అండగా ఉంటూ, తను విధు ల్లో బిజీగా ఉన్నా తనను నిరంతరం ప్రోత్స హిస్తూ ముందు కు సాగేలా సహక రిస్తున్న తన సతీమణి డా. కే.సుమ (బయో కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్) సహకారం మరువలేనని జగదీష్ అంటారు. డా. జగదీష్, డా. సుమ దంపతులకు ఇద్దరు కూతుళ్ళు (నేహా, దిశ) ఉన్నారు. ప్రతీ మనిషి విజయం వెనుకా ఒకరున్నట్టే తన విజయం వెనుక తన కన్నతల్లిదండ్రులు, కుటుంబసభ్యులతో పాటు తన సతీమణి డా. కే. సుమ ఉన్నారని ఆయన గర్వంగా చెపుతారు. తాను ఇంతటి ఘనత సాధించడానికి చిన్నప్పుడు ఒకటి నుండి ఐదో తరగతి చదవడానికి చిల్లిగవ్వలేని రోజుల్లో తనలోని ప్రతిభను గుర్తించి తనకు ఆర్దిక సాయం అందించిన



జయరావు పంతులుగారిని, కందుకూరులో 6నుండి 8వ తరగతి వరకూ చదువుతున్న రోజుల్లో నాటి వార్డెన్ లక్ష్మీ నరసింహం గారు చేసిన సాయం, తోడ్పాటును , వైద్య విద్యలో తోడ్పాటునందించిన చిరకాల స్నేహితుడు ఎరమల మల్లికార్జునరావు చేసిన సాయాన్ని మర్చి పోలేనని డా. జగదీష్ జ్ఞాపకాలను నెమరువేసుకుంటారు. అన్నయ్య రమేష్ అప్పటికే డిగ్రీ పూర్తిచేసి తనకు ఆదర్శంగా నిలిచారని డా. జగదీష్ గర్వపడుతుంటారు. ప్రస్తుతం రోజూ కనీసం రెండు బ్రెయిన్ ఆపరేషన్లు చేస్తూ తనకు పెద్ద బాధ్యత అప్పగించి, తనకు తోడ్పాటును అందిస్తున్న మమత

